క్లుప్తంగా

ఉత్సవాల నిర్వహణలో నిబంధనలు పాటించాలి


సీఐ ఎస్.కామేశ్వరరావు

గార: వినాయక ఉత్సవాలపై కమిటీ సభ్యులు సమాచారమిచ్చి విధిగా నిబంధనలు పాటించాలని గార సీఐ ఎస్. కామేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ లౌడ్ స్పీకర్లు, డీజేలు వంటివి వినియోగించరాదన్నారు. ఉదయం నుంచి సాయంత్రం 9 గంటలకు వరకు మాత్రమే మైక్‌లు వినియోగించాలన్నారు. నిమజ్జనం సమయాన్ని ముందుగానే పోలీసులకు తెలియజేయాలన్నారు. త్వరలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహిస్తామన్నారు.

రామచంద్రశేఖరశర్మకు స్పిరిట్యువల్ సైంటిస్ట్ అవార్డు


అవార్డు అందుకుంటున్న రామచంద్రశేఖరశర్మ దంపతులు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలోని రాజరాజేశ్వరీ త్రిపుర సుందరీ దేవి పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖరశర్మకు స్పిరిట్యువల్ సైంటిస్ట్ అవార్డుతో శుక్రవారం సత్కరించారు. విశాఖలోని మాప్రేమ ఫౌండేషన్ హాలులో ఆంధ్రా యూనివర్సిటీ మీడియా రిలేషన్స్ ఆధ్వర్యంలో ఆల్ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నమెంట్, సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ సంయుక్త నిర్వహణలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈయనతోపాటు పెంట వాశిష్ట కార్తికేయ శర్మ ఉన్నారు.

ఇదేం తీరు..!


లబ్ధిదారులతో మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు


శ్రీకాకుళం రూరల్: జగనన్న కాలనీ నిర్మాణాలపై తెలుగుదేశం నాయకులు కుట్రలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుంటే వాటిని ఆపాలంటూ రెవెన్యూ అధికారులు వద్దకు వెళ్లి నానా రచ్చ చేస్తున్నారు. చాపురం పంచాయతీ సిద్ధిపేట గ్రామంలో పేదలకు స్థలంలో కొద్ది రోజులుగా లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపడుతుండగా అదే గ్రామానికి చెందిన కొందరు టీడీపీ నేతలు దఫదఫాలుగా ఫిర్యాదులు చేస్తూ పనులకు అడ్డపడుతున్నారు. శుక్రవారం ఏకంగా ధర్నాకు దిగారు. దీంతో గొడవలకు ఆస్కారం ఇవ్వకుండా లబ్ధిదారులు పనులు ఆపేశారు.

ఆదిత్యుని సన్నిధిలో జగదీశ్వర గుప్తా


గుప్తాకు జ్ఞాపిక అందజేస్తున్న క్షేమేంద్ర శర్మ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని తెలంగాణ రాష్ట్రం సిద్ధిపేట జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రపంచ ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు తడక జగదీశ్వర గుప్తా శుక్రవారం దర్శించుకున్నారు. ఈయన వెంట హైకోర్టు న్యాయవాదులు పబ్బ రమేష్ గుప్తా, కమ్మరి వెంకటాచారి తదితరులున్నారు.

ఎన్నికల లబ్ధి కోసమే యూనిఫాం సివిల్ కోడ్


ప్రసంగిస్తున్న న్యాయవాది తర్లాడ రాధాకృష్ణ

శ్రీకాకుళం కల్చరల్: ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా యూనిఫాం సివిల్ కోడ్(ఏకరూప పౌర సంస్కృతి) వీలుపడదని ప్రముఖ న్యాయవాది తర్లాడ రాధాకృష్ణ స్పష్టం చేశారు. గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం, యూటీఎఫ్ జిల్లా కమిటీల సంయుక్త నిర్వహణలో శుక్రవారం సంఘ కార్యాలయంలో యూనిఫాం సివిల్ కోడ్ అంశంపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు వి.జి.కె.మూర్తి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొందూరు అప్పారావు, డాక్టర్ అదీబ్ హసన్, సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

వప్పంగి హైస్కూల్లో యువ టూరిజం క్లబ్

శ్రీకాకుళం రూరల్: మండలంలోని వప్పంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యువ టూరిజం క్లబ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై పర్యాటకం ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉమాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీకాకుళం అర్బన్: గాంధీమందిరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ప్రతినిధులు


ఇంజనీర్లతో కమిషనర్ ఓబులేసు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి తదితరులు

నవ భారత నిర్మాతలు ఇంజినీర్లు


ఎచ్చెర్ల క్యాంపస్: ట్రిపుల్ ఐటీలో మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులర్పిస్తున్న అధికారులు

బావి భారతావనికి ఇంజినీర్లే దిక్సూచి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం ఇంజినీర్స్ డే సందర్భంగా విద్యాసంస్థలు, కార్యాలయాల ఆవరణలో ఇంజినీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

–సాక్షి నెట్‌వర్క్


ఎచ్చెర్ల క్యాంపస్: శివానీ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న అతిథులు


అరసవల్లి: ఇంజినీర్స్ డే సందర్భంగా రక్తదానం చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది


శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో మోక్షగుండంకు నివాళిర్పిస్తున్న ప్రిన్సిపాల్ శివశంకర్ తదితరులు


శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: ఇరిగేషన్ కార్యాలయంలో ఇంజినీర్స్‌డే వేడుకలు


శ్రీకాకుళం పాతబస్టాండ్: ఇంజినీర్లకు ప్రశంసా పత్రం సత్కరిస్తున్న పీడీ చిట్టిరాజు


ఎచ్చెర్ల క్యాంపస్: వెంకటేశ్వర కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మోక్షగుండం చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న విజయ్‌కుమార్



శ్రీకాకుళం న్యూకాలనీ: నూసెంట్రల్ స్కూల్లో మోక్షగుండం చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న బి.మల్లేశ్వరరావు

జగనన్న ఆరోగ్య సురక్ష పోస్టర్లు ఆవిష్కరణ

రణస్థలం: రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రచార పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ మూడు నుంచి 26 రోజుల పాటు 26 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరుగుతాయన్నారు. రావాడ, పాతర్లపల్లి పీహెచ్‌సీ వైద్యుల పర్యవేక్షణలో ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సాయికుమార్ తదితరులు

జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పరిషత్ ఏవో ధనుంజయరావు, మండల జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, క్రిష్ణాపురం సర్పంచ్ కంబపు రామిరెడ్డి, రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మంనాయుడు ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

శ్రీకాకుళం న్యూకాలనీ: చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని శ్రీకాకుళం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మొదలవలస కృష్ణవేణి అన్నారు. కళాశాలలో శుక్రవారం 'చట్టాలు–మహిళా భద్రత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం వన్‌టౌన్ సీఐ లెంక సన్యాసినాయుడు, స్ఫూర్తి దిశా పోలీస్‌స్టేషన్ బృందం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. దిశా వంటి చట్టాలను తీసుకొచ్చిందన్నారు. 100 నెంబర్‌కు డయల్ చేసిన కొద్ది నిమిషాల్లోనే పోలీసుల భద్రత కల్పిస్తారని, ధైర్యంగా ఫోన్ చేయాలన్నారు.

మట్టి గణపతుల పంపిణీ

శ్రీకాకుళం కల్చరల్: వినాయక చవితి సందర్భంగా నగరంలోని పలు వినాయక దేవాలయాల వద్ద శుక్రవారం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. మొండేటివీధిలోని లక్ష్మీ గణపతి ఆలయంలో షిరిడిసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో వైశ్యరాజు రామరాజు కుటుంబ సభ్యులు గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కర్రా భాస్కరరావు, జి.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాస చక్రవర్తి, శిల్లా ఉపేంద్రరావు, గుడ్ల కొండబాబు, అప్పారావు, మనోహర్, షన్ముఖ, జామి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. మంగువారితోటలోని సంపత్ వినాయక దేవాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లారిదేవి, రాంబాబు, అర్చకులు మోహనాచార్యులు పాల్గొన్నారు.


మొండేటివీధిలో విగ్రహాల పంపిణీ

వెంకటాపురంలో ఉచిత వైద్య శిబిరం

ఎచ్చెర్ల: లావేరు మండలం వెంకటాపురం సచివాలయం వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటివైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. 80 మందికి నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 45 మందిని శస్త్రచికిత్సలకు ఎంపికచేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి తరలించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బొంతు యల్లంనాయుడు, ఆప్తాలమిక్ అధికారి ఆర్.సురేష్, క్యాంపు కోఆర్డినేటర్ ఎం.సాయికుమార్, సీహెచ్ వెంకటరమణ ఉన్నారు.

సంక్షిప్తంగా..

దైవజనుల సహవాసం నూతన కమిటీ ఎన్నిక


నూతన కమిటీ కార్యవర్గం

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం మండల, పట్టణ దైవజనుల సహవాసం నూతన కమిటీ ఎన్నిక గురువారం కీస్టోన్ చర్చిలో జరిగింది. జిల్లా నాయకుడు బిషప్ డి.ఎస్.వి.ఎస్.కుమార్ నాయకత్వంలో శ్రీకాకుళం మండల, పట్టణ పాస్టర్స్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీకి ముఖ్య సలహాదారులుగా బిషప్ గోడీ శామ్యూల్, డాక్టర్ జె.కృపానందం, గౌరవ సలహాదారులుగా రెవ.ఎస్‌జేఏ దయానంద్, డాక్టర్ కె.విశ్వాసరావు, పాస్టర్ ఆర్‌సీహెచ్ సద్గుణరావు, బిషప్ కె.సుజ్ఞానరావు, బిషప్ ఎ.శామ్యూల్ మొజెస్, గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ గోడీ జోషప్ డానియేలు, అధ్యక్షుడిగా డాక్టర్ జుత్తుక జాన్ జీవన్, సహాధ్యక్షులుగా డాక్టర్ కె.డానియేలు, కార్యదర్శిగా సీహెచ్ ప్రేమ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా పాస్టర్ గంటా యేసయా, కోఆర్డినేటర్ సెక్రటరీగా రెవ.కె.జయరాజు, కోశాధికారిగా రెవ.కె.జాన్‌బాబు, ఉప కోశాధికారిగా రెవ.ఎం.క్రిస్టోఫర్, సభ్యులుగా పాస్టర్ ఎన్ సురేష్, ఎం.శారాజాన్సన్‌లను ఎన్నుకున్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

రణస్థలం: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని పైడిభీమవరం అరబిందో ఫార్మా హెచ్ ఆర్ అడ్మిన్ మేనేజర్ కమలాకర్ రెడ్డి తెలిపారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రణస్థలం నుంచి ఆనందపురం వరకు జాతీయ రహదారి–16పై 2,500 మొక్కలను సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా శుక్రవారం నాటారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

అరసవల్లి: ఆమదాలవలస ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రాగోలు పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ బయ్యన్నాయుడు, డిప్యూటీ ఈఈ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రావిపాడు, వాకలవలస, లంకాం, కొత్తరోడ్డు, గూడెం, జెమ్స్ ఆసుపత్రి ప్రాంతం, బావాజీ పేట, చంద్రయ్యపేట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

అర్హులకు పింఛన్ల పంపిణీ

శ్రీకాకుళం రూరల్: రాగోలు పంచాయతీ పరిధిలో 46 మంది లబ్ధిదారులకు కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. సర్పంచ్ గేదేల చెంగల్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ తిరుమలదేవి పాల్గొన్నారు.

గార: అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నామని గార సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, కొర్ని సర్పంచ్ పీస గోవిందరాజులు అన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లను ఆయా సచివాలయాల్లో శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆరంగి రమణమూర్తి, మార్పు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా ఓటర్ల జాబితా తయారీ

జి.సిగడాం: ఓటర్ల జాబితాను సక్రమంగా రూపొందించాలని బీఎల్‌వోలకు మండల అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి పప్పల వేణుగోపాలరావు సూచించారు. బూత్‌లెవెల్ అధికారులతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఓట్ల తొలగింపు, చేర్పుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సూపర్‌వైజర్లు రామచంద్రరావు, హనుమంతురావు ఉన్నారు.

రోణంకికి ఘనంగా నివాళి


అప్పలస్వామి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రచయిత, సాహితీ విమర్శకుడు రోణంకి అప్పలస్వామి 114వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ బిడ్డిక అడ్డయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో మంది రచయితలకు అప్పలస్వామి ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజ ప్రగతే లక్ష్యంగా రచనలు సాగాయన్నారు. భాషా అభ్యున్నతికి కృషిచేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అరసం జిల్లా కార్యదర్శి చింతాడ కృష్ణారావు, అసిస్టెంట్ గుంట లీలావరప్రసాదరావు, రెడ్డి తిరుపతిరావు, ఉమ్మడి శాంతి పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే, వీసీ

విజయనగరంలో మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ నిమ్మ వెంకటరావు సీఎంను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వర్సిటీని సందర్శించి నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించాలని ఆహ్వానించినట్టు వీసీ చెప్పారు.

–ఎచ్చెర్ల క్యాంపస్/రణస్థలం




సీఎంను కలిసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ బుడుమూరు రాజేష్



జగనన్న కాలనీల్లో వసతులపై దృష్టి సారించాలి

గార: జగనన్న కాలనీల్లో వసతి సౌకర్యాలపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ గొండు రఘురామ్ సూచించారు. శుక్రవారం గార మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇప్పటికీ పలుచోట్ల విద్యుదీకరణ పనులు జరగలేదన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి తాగునీరు అందేలా ఏర్పాటు చేయాలని అంపోలు సర్పంచ్ గొండు జయరాం కోరారు. బూరవెల్లిలో విద్యుత్ లైన్‌మేన్ ఇష్టారాజ్యంగా విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరగా, ముందుగా సరెండర్ చేయాలని ఎంపీపీ ఆదేశించారు. కల్లుగీత కార్మికుల విషయంలో అనధికారికంగా పింఛన్లు మంజూరు చేస్తున్నారని, దీనిపై ఎక్సైజ్ శాఖ దృష్టి పెట్టడం లేదని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకెళ్లారు. ఇంకుడు గుంతల నిర్మాణంపై మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి సభ్యులకు అవగాహన కల్పించారు. సతివాడ పరిధిలో ఐరన్ స్తంభాలున్నాయని, వాటిని మార్చాలని ఎంపీటీసీ పి.శ్రీరాములు కోరారు. విద్యుత్ మీటర్ల ఆధార్ సీడింగ్‌కు వినియోగదారులు సహకరించాలని ఏఈ పవన్‌కుమార్ కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేకు వలంటీర్లు సహకరించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి పద్మావతి పట్నాయక్ కోరారు. కళింగపట్నం పీహెచ్‌సీ వైద్యాధికారి యుగంధర్ విధులకు హాజరుకాకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో ఎంపీడీఓ సంజీవ రమణయ్య, వైస్ ఎంపీపీలు అరవల శార్వాణమ్మ, అంధవరపు రామలక్ష్మి, పీస గోపి, మార్పు పృథ్వీరాజ్, మార్పు రమణ, గొలివి వెంకటరమణమూర్తి, ముద్దాడ గోవిందరావు, యాళ్ల నారాయణమూర్తి, సుంకాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

తపాలా సేవలు ప్రైవేటీకరణ ఆపాలి

శ్రీకాకుళం అర్బన్: ఉత్తరాల బట్వాడా కోసం నోడల్ డెలివరీ సెంటర్‌లను, హబ్‌లను ఏర్పాటు చేస్తూ పోస్టల్ సేవలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. అఖిల భారత తపాలా ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం శ్రీకాకుళం ప్రధాన తపాలా కార్యాలయం వద్ద తపాలా ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా పోస్టుమేన్ యూనియన్ కార్యదర్శి బాబూరావు, ఎన్ఎఫ్‌పీఈ కన్వీనర్ గణపతి, పోస్టల్ – ఆర్.ఎం.ఎస్ పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రమేష్, పాత్రో, రాంబాబు, కామేశ్వరరావు, చంద్రకిరణ్, ఢిల్లీశ్వరరావు, కిషోర్, శివప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరుల పాల్గొన్నారు.


ప్రధాన కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

ఉత్సాహంగా క్రీడాపోటీలు

ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎచ్చెర్ల నియోజకవర్గస్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. అండర్–14, అండర్–17 విభాగాల్లో బాల, బాలికలు వాలీబాల్ జట్లను ఎంపిక చేశారు. పోటీలను స్థానిక సర్పంచ్ పైడి భాస్కరరావు ప్రారంభించారు. ఎంపిక జాబితాలను అధికారులకు అందజేస్తామని నియోజకవర్గ క్రీడా పోటీల ఇన్‌చార్జి సూరిబాబు చెప్పారు. జిల్లా పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వి.రమణ, హెచ్ఎం చల్లా భారతి పాల్గొన్నారు.


ఎంపికకు హాజరైన క్రీడాకారులు